# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

| prajakshetram.in |



రిపోర్టర్లు కావలెను

ప్రజాక్షేత్రం

కాల్ : 9177920459



సంపుటి: 01 సంచిక: 317 హైదరాబాద్ శనివారం 03-05-2025 పేజీలు: 08 వెల 4/-





## అమరావతి కేవలం ఒక నగరం కాదు

# ఒక శక్తి

అమరావతి పునఃప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని మోదీ

తెలుగులో ప్రసంగించి ఆకట్టుకున్న ప్రధాని

దాదాపు రూ. 60 వేల కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు




04

## చర్చలకు సిద్ధమన్న

# ఆర్టీసీ జేఏసీ..




**మే 7 నుంచి నిరవధిక సమ్మెకు పిలుపునిచ్చిన ఆర్టీసీ జేఏసీ**

మే డే సందర్భంగా ఆర్టీసీ ఉద్యోగుల సమ్మెపై మాట్లాడిన సీఎం

సమ్మె వెళ్లొద్దని కోరిన సీఎం రేవంత్ రెడ్డి

02

సమ్మెతో ఆర్టీసీ నష్టపోతుందన్న సీఎం రేవంత్

సీఎం మాటలపై సానుకూలంగా స్పందించిన ఆర్టీసీ జేఏసీ



## ప్రైవేట్ స్కూల్స్లో ఉచిత విద్య ఈసారైనా అమలవుతుందా?

04

- హైకోర్టు ఆదేశాలతో 25 శాతం ఉచిత సీట్లపై పేద ప్రజల ఆశలు
- గత కొన్నేళ్లుగా రాష్ట్రంలో అమలు కాని విద్యాహక్కు చట్టం
- వేలకు వేలు ఫీజులు కట్టలేక పేదల అవస్థలు



## అక్రమ మదర్సాలు, మసీదులపై యోగి సర్కార్ ఉక్కుపాదం.. ఇండో-నేపాల్ సరిహద్దు ప్రాంతాల్లో విస్తృత చర్యలు..

02

## అధికారులపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

# సీరియస్..

**ఉప్పల్ నుంచి ఘట్ కేసర్ వైపు నిర్మిస్తున్న ఫ్లైఓవర్**

ఫ్లైఓవర్ నిర్మాణానికి భూ సేకరణ ప్రక్రియలో జాప్యం

ప్రాజెక్టు పనులు వేగంగా పూర్తయ్యేలా చూడాలన్న మంత్రి

భూసేకరణ జాప్యం అంశం పై అధికారులపై కేంద్ర మంత్రి సీరియస్



02



## ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి.. ఎందుకంటే..?

సీడబ్ల్యూసీ మీటింగ్ కోసం ఢిల్లీకి సీఎం రేవంత్

పహల్గామ్ దాడిపై కాంగ్రెస్ స్పష్టమైన ప్రకటనకు ఆసక్తి

జనగణన, పెండింగ్ ప్రాజెక్టులపై రాష్ట్రాభిప్రాయం వెల్లడి

02

## అలా చేస్తే అసైన్డ్ పట్టాలు రద్దు

- జిల్లాకో మండలంలో రెవెన్యూ సదస్సు
- మే చివరికల్లా దరఖాస్తులకు పరిష్కారం
- సేకరించిన భూముల వివరాలు అప్‌డేట్
- అర్హులకు ఇందిరమ్మ స్కీమ్‌లో ఇండ్లు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడి



04


## సాదాబైనామాలో పెద్దఎత్తున సమస్యలు ఈనెల 5 నుంచి 28 జిల్లాల్లో సదస్సులు

భూభారతి పైలెట్ ప్రాజెక్టు

సాదాబైనామాల్లో పెద్దఎత్తున సమస్యలు

హైదరాబాద్ మినహా అన్ని జిల్లాలోనూ

ఈనెల5 నుంచి సదస్సులు



04

# దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కులగణన కూడా చేపడుతున్న సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**నారాయణపురం,మే 02 (ప్రజాక్షేత్రం):**

జాతీయస్థాయిలో జనగణనతో పాటుగా కులగణన చేపట్టాలనే నిర్ణయం తీసుకున్న కేంద్ర క్యాబినెట్ నిర్ణయాన్ని స్వాగతిస్తూ ఈరోజు సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో బిజెపి సంస్థాన్ నారాయణపురం మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపతానికి పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఈ దేశాన్ని 60 సంవత్సరాలు పాలించినటువంటి కాంగ్రెస్ పార్టీ చేయలేనటువంటి సాహసోపేతమైన నిర్ణయాన్ని నేడు నరేంద్ర మోడీ నేతృత్వంలోని భారత ప్రభుత్వం చేపట్టడాన్ని హర్షిస్తూ స్వాతంత్రానికి పూర్వం 1931లో బ్రిటిష్ హయాంలో జరిగిన కులగణన ఇప్పటివరకు 60 సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్ పార్టీ చేపట్టలేదు కాబట్టి మోడీ దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కులగణన కూడా చేపట్టడం హర్షించదగ్గ విషయం 60 ఏళ్లు అధికారంలో ఉండి కులగణన చేయడం చేతకాని కాంగ్రెస్ పార్టీ ఇవాళ నరేంద్ర మోడీ కులగణనను చేపట్టగానే మా రాహుల్ గాంధీ డిమాండ్ మేరకే నరేంద్ర మోడీ ఈ నిర్ణయం తీసుకున్నారని జబ్బలు చరుచుకోవడం కాంగ్రెస్ పార్టీ అవకాశవాద రాజకీయాలకు పాల్పడుతుందనడానికి నిదర్శనం,కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో చేసినటువంటి కులగణన మీ రాజకీయ స్వార్థం కోసం తప్పులతడకగా తయారు చేయడమే కాకుండా ముస్లింలను బీసీలలో చేర్చి అసలైన బీసీలను పూర్తిగా అన్యాయం చేయడంతో పాటు గతంలోనే 56% ఉన్న బీసీ జనాభాను ముస్లింలతో కలిపి కేవలం 52%గానే చూపించడం అనేది బీసీలను అణగదొక్కడమే అని వారు ఈ సందర్భంగా విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఈ సెప్టెంబర్ నుండి మొదలు కాబోతున్న కులగణనలో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీల జనాభా మరియు ఎస్సీ ఎస్టీల జనాభా ఎంత ఉన్నది అనే వాస్తవాలు తేటతెల్లం కాబోతున్నాయని వారు ఈ సందర్భంగా తెలుపుతూ కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ క్యాబినెట్లో బీసీలు 27 మంది ఎస్సీలు 12 మంది ఎస్టీలు 8 మంది మైనార్టీలు 5మంది మొత్తం క్యాబినెట్లో 60 శాతానికి పైగా బీసీ ఎస్సీ,ఎస్టీ మైనారిటీ కులాలకు చెందిన వారికి కేంద్ర మంత్రివర్గంలో స్థానం కల్పించడం అనేది భారతీయ జనతా పార్టీకి బడుగు బలహీన వర్గాల మీద ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న తెలంగాణ ప్రభుత్వంలో ఎంతమంది బీసీలున్నారు? ఎంతమంది ఎస్సీ, ఎస్టీలున్నారు? దీనిని బట్టి ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీల మీద ఉన్న చిత్తశుద్ధి ఏపాటిదో తెలంగాణ ప్రజలకు తెలిసిపోయింది,మీరు ఆచరణలో అమలు చేయకుండా మేకపోతు గాంభీర్యాలను ప్రదర్శిస్తూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన కార్యక్రమానికి మా వాళ్లనే అని కాంగ్రెస్ పార్టీ సంకలు గుద్దుకోవడం నీతిమాలిన రాజకీయాలకు పరాకాష్ట అని వారు అన్నారు,దేశానికే రోల్ మోడల్ తెలంగాణ కుల గణన అని విర్రవీగుతున్న ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి క్రిస్టియన్లను ఎస్సీ,ఎస్టీలలో కలిపి చూపించి,ముస్లిం మైనారిటీలను బీసీ జనాభాలో చూపించి ఎస్సీ,ఎస్టీ,బీసీలకు నిలువునా ముంచడమే కాకుండా ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి ఈయన రోల్ మోడల్ అని ప్రగల్బాలు పలకడం సిగ్గుచేటు అని వారు ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్,ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్,జిల్లా కౌన్సిల్ సభ్యులు దాసోజు వెంకటాచారి,జిల్లా నాయకులు వంగరి రఘు,సాగర్ల లింగయ్య యాదవ్,నందగిరి జగత్ కుమార్,బండమీది కిరణ్,గొల్లూరి యాదగిరి సాగర్,కట్కూరి వెంకటేష్ గౌడ్,బూస శీను,ఉప్కాగుల గిరిబాబు గౌడ్,సుర్వి వెంకటేష్ గౌడ్,నర్రి నరసింహ్మ,బద్దం యాదయ్య గౌడ్,గూడూరు మంజునాథ్ రెడ్డి,చిలువేరు వెంకటేష్,గుండె మల్లేష్ యాదవ్,శిఖలమెట్ల వెంకటేష్, జక్కర్తి గణేష్,కట్కూరి శ్రీకాంత్ గౌడ్,గంజి సునీల్,బోడ శివ,పాలకుర్ల లింగస్వామి గౌడ్,సదర్పల్లి వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.






## అరూరులో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం

**వలిగొండ,మే 02(ప్రజాక్షేత్రం):**

యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామంలో శుక్రవారం ఆల్ ఇండియా పిలుపుమేరకు కాంగ్రెస్ చేపట్టిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.మాత్మ గాంధీ కి,అంబేద్కర్ కు,పూలమాలవేసి అరూరు గ్రామంలో ప్రదర్శన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వలిగొండ మాజీ ఎంపీపీ నూతి రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి,మార్కెట్ చైర్మన్ భీమ్ నాయక్,మాజీ వలిగొండ ఎంపీపీ చిట్టిడి జనార్ధన్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారు నరసింహారెడ్డి, అరూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ యాదవ్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మల శ్రీనివాసు,వలిగొండ మండలఓబిసి సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకా చారి,సింగిల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి,మత్స్యగిరి గుట్ట ధర్మకర్త లు,రవి కుమార్,మాజీ సర్పంచ్ జినుకల దానయ్య,మాజీ సర్పంచ్ చెమ్మయ్య,ఆరూరు గీత కార్మిక సంఘం అధ్యక్షులు కళ్లెం బాలశంకర్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మైసొల్ల ప్రవీణ్,పిట్టల సుధాకర్,రేఖ మచ్చ గిరి,ఎర్ర సాయి గౌడ్,ఆవుల అంజయ్య,ఆవుల సత్యనారాయణ,పోలేపాక రమేష్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## గాజువాక ఏసీపీ త్రినాధ్ పుట్టినరోజు వేడుకలు..

**గాజువాక, మే 2(ప్రజాక్షేత్రం ):**గాజువాక సౌత్ ఏసిపి త్రినాధ్ కు గాజువాక మీడియా మిత్రులు ఆయన పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన చేతుల మీదగా కేక్ కటింగ్ చేసి మీడియా మిత్రులకు తినిపించడం జరిగింది.. అనంతరం ఆయన మాట్లాడుతూ నా పుట్టినరోజు వేడుకలకు మీడియా మిత్రులు చేతుల మీదగా కేక్ కటింగ్ ఏర్పాటు చేసి నాపై మీరు చూపించిన అభిమానాన్ని ఎప్పటికీ మర్చిపోలేని అని ఏసీపీ త్రినాధ్ ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో 10 టీవీ రాజు,గ్రేటర్ న్యూస్ రాజు, యువ న్యూస్ కిరణ్,జ్యోతి వాసు,సత్యా గ్రహం రాజు, నెంబర్ వన్ ఛానల్ ఈశ్వరరావు,ఆజాదు బాలు తదితరులు పాల్గొన్నారు.



## ఉండవెల్లి మండలం ప్రగటూరు గ్రామంలో 18 గడ్డివాములు దగ్ధం...

**బాధిత కుటుంబాలను పరామర్శించిన అల్లంపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డప్ప,వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్.**

**ఉండవల్లి,మే 02(ప్రజాక్షేత్రం):**జోగులాంబ గద్వాల జిల్లా,అలంపూర్ నియోజకవర్గం,ఉండవెల్లి మండల పరిధిలోని ప్రగటూర్ గ్రామం లో రైతూ లా 18 గడ్డివాములు,800 పివిసి పైప్ లూ కాలిపోవడం జరిగింది.ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేస్తూన్నారు మరియు 3 ఎద్దుల బండ్లు కాళిపోవడం జరిగింది. చరవాణిలో అడిషనల్ కలెక్టర్ తో మాట్లాడి బాధితులకు న్యాయం చేయాలని కోరారు తక్షణమే స్పందించి ఎమ్మార్వో ప్రభాకర్ మరియు ఆర్ ఐ ప్రగాటూరు గ్రామానికి రావడం జరిగింది అధికారులు పంచనామ చేసి బాధ్యులకు న్యాయం చేస్తా మని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపాల్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు రమణ, రమేష్,మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.




## గాజువాక కోర్టులో 13వ అదనపు జిల్లా న్యాయమూర్తి షణ్ముఖరావు పర్యవేక్షణలో (ఆటో డ్రైవర్లు) అసంఘటిత కార్మికులకు అవగాహన సదస్సు

**గాజువాక,మే 2(ప్రహక్షేత్రం):**

అంతర్జాతీయ కార్మిక దినోత్సవ సందర్భంగా మండల న్యాయ సేవాధికార సంస్థ గాజువాక కోర్టు ప్రాంగణంలో అసంఘటిత కార్మికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 13వ అదనపు జిల్లా న్యాయమూర్తి షణ్ముఖరావు హాజరయ్యారు. గాజువాక బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి యశోదర వేదమణి, కార్యదర్శి చిరంజీవి, ఎంవి ఇన్స్పెక్టర్ జి సత్యం నాయుడు, గాజువాక లేబర్ ఆఫీసర్ వి నరేష్ ,పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది నియోజకవర్గంలో ఉన్న ఆటో డ్రైవర్లు , రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా తీసుకోవలసిన జాగ్రత్తలు మెలకువలు తెలియపరిచారు. ఇన్సూరెన్స్ ప్రాముఖ్యత ప్రయాణికులు పట్ల ఎలా మర్యాదగా మసులుకోవాలో తదితర అంశాలను క్షుణ్ణంగా డ్రైవర్లకు అర్థమయ్యే తీరులో ముఖ్య వక్తులు తెలియపరిచారు. కార్యక్రమంలో గాజువాక 86 ఆటో స్టాండ్ ల కార్యవర్గం మరియు డ్రైవర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## షాద్‌నగర్ కోర్టుకు అఘోరీ శ్రీనివాస్..



**షాద్‌నగర్, మే 02(ప్రజాక్షేత్రం):**సినీ నిర్మాత వద్ద డబ్బులు తీసుకొని మోసగించారనే ఫిర్యాదుపై అఘోరీ శ్రీనివాస్‌పై కేసు నమోదు చేసిన మోకిల పోలీసులు శుక్రవారం కేసు విచారణలో భాగంగా మరోమారు షాద్‌నగర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి రవి ముందు ప్రవేశపెట్టారు. చేవేళ్ల కోర్టులో ప్రవేశపెట్టవెల్సి ఉండగా అక్కడి కోర్టు ఇంచార్జ్ న్యాయమూర్తిగా ఉన్న రవి.. షాద్‌నగర్ న్యాయమూర్తిగా బాధ్యతలు తీసుకోవడంతో మోకిల పోలీసులు షాద్‌నగర్ కోర్టులోని న్యాయమూర్తి ముందు ప్రవేశపెట్టారు. పోలీసులు నమోదు చేసిన కేసు వివరాలను పరిశీలించిన న్యాయమూర్తి రవి అఘోరీ శ్రీనివాస్‌కు మరో 14 రోజుల పాటు రిమాండ్ విధించారు. దీంతో మోకిల పోలీసులు అఘోరిని చంచల్‌గూడ జైలుకు తరలించారు. అఘోరీతో మీడియా ప్రతినిధులు మాట్లాడేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన ఏ జే ఆర్ ఫౌండేషన్

**వలిగొండ,మే 2(ప్రజాక్షేత్రం ):**యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల పరిధిలోని పహిల్వాన్ పూర్ గ్రామానికి చెందిన గొర్ల నర్సమ్మ, మెరుగు పాపమ్మ చాలా రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు.వారి యొక్క కుటుంబ సభ్యులకి ఏ జే ఆర్ ఫౌండేషన్ ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో వీరికి 10 వేల రూపాయలు ఆరిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు,ఏజెఆర్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## శవం కనిపిస్తే చాలు... వైయస్ జగన్ రాబందులా వాలిపోతారు

- ఐదేళ్ల పాలనలో స్వరూపానంద సూచనలతో దేవాదాయ శాఖను భ్రష్టు పట్టించారు
- సింహాచలంలో అనువంశిక ధర్మకర్తను తప్పించి చరిత్ర హీనులయ్యారు
- ఇప్పుడేమో వైయస్ జగన్ మొసలి కన్నీరు కారుస్తున్నారు
- మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ పై "తెలుగు శక్తి" విమర్శనాస్త్రాలు



**విశాఖపట్నం, మే 2(ప్రజాక్షేత్రం) :** ఇప్పటివరకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎన్టీఆర్ వైద్య సేవ చైర్మన్ సీతంరాజు సుధాకర్ పై విమర్శనాస్త్రాలు సంధించిన తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్.. తాజాగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని టార్గెట్ చేశారు. తనదైన శైలిలో నిప్పులు చెరిగారు. దేవదాయ శాఖను, సింహాచలన్నీ భ్రష్టు పట్టించిన వైయస్ జగన్మోహన్ రెడ్డి శవ రాజకీయాలు చేయడం ఆయనకే చెల్లిందని విమర్శించారు. శుక్రవారం ఉదయం డాబాగార్డెన్స్ లోని వీజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజలను ఐదేళ్లపాటు పీడించుకుతున్న వైయస్ జగన్మోహన్ రెడ్డి సర్కారు శారదా పీఠానికి అధిపతిని అని చెప్పుకున్న స్వరూపానంద సేవలో తరించిందన్నారు. దేవదాయశాఖ కార్యకలాపాలు మొత్తం స్వరూపానంద చేతికి వెళ్ళాయని ఆరోపించారు. చివరకు.. స్వరూపానంద సూచనలతోనే ప్రపంచ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం సింహాచలం దేవస్థానం అనువంశిక ధర్మకర్తను కూడా మార్చేసిన నీచమైన చరిత్ర వైయస్ జగన్మోహన్ రెడ్డి ది అన్నారు. తద్వారా మనోభావాలు దెబ్బతిన్న భక్తుల దృష్టిలో వైఎస్ జగన్ చరిత్ర హీనుడిగా మిగిలిపోయారన్నారు. ఇప్పుడు అటువంటి వ్యక్తి సింహాచలం ఘటనపై మొసలి కన్నీరు కార్చడం దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందన్నారు. సింహాచల చరిత్రలో ఎప్పుడూ కూడా అవాంఛనీయఘటన సంభవించలేదని ప్రకృతి విపత్తు కారణంగా బలమైన ఈదురు గాలులు, భారీ వర్షానికి సింహాచలంలో గోడ కూలిపోయింది అన్నారు. మరోవైపు ఇదే అంశంపై ప్రభుత్వం నియమించిన త్రిసభ్య కమిటీ విచారణ కూడా కొనసాగిస్తోందని తెలిపారు. ప్రభుత్వం బాధిత కుటుంబాలను ఆదుకుని వారి కన్నీటిని తుడిచే ప్రయత్నం చేస్తున్న సమయంలో మాజీ ముఖ్యమంత్రి, మానసిక రోగి.. వైయస్ జగన్మోహన్ రెడ్డి ఒక రాబందులా వాలిపోయారన్నారు. ఇప్పుడే కాదు ఏ ఘటనలో ఎవరు ప్రాణాలు కోల్పోయినా.. తనకు లాభం ఉంటుందంటే వైయస్ జగన్ రాబందులా వాలిపోతారని తీవ్ర వ్యాఖ్య చేశారు. అసలే బాధలో ఉన్న బాధిత కుటుంబాల వద్దకు వెళ్లి.. పుండు మీద కారం జల్లే విధంగా వ్యవహరించారని బి.వి.రామ్ విమర్శించారు. వైయస్ జగన్ తానా అంటే తందానా అన్నట్టు.. బొత్స సత్యనారాయణ, కోడిగుడ్ల శాఖ మాజీ మంత్రి గుడివాడ తదితరులు డ్రామాను మరింతగా రక్తి కట్టిస్తున్నారన్నారు. ఇప్పటికైనా శవ రాజకీయాలు మాని హుందాగా ప్రవర్తించాలని వైసీపీ నేతలకు హితవు పలికారు. ఏది ఏమైనప్పటికీ సింహాచలంలో సంభవించిన దుర్ఘటన అత్యంత బాధాకరమని, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికార యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని రామ్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

**పరిహారం బాధ్యులైన అధికారుల నుంచే వసూలు చేయాలి**

సింహాచలం ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారికి పరిహారం 25 లక్షలు కాకుండా 50 లక్షల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పరిహారం బాధ్యులైన అధికారుల నుంచే వసూలు చేయాలన్నారు. దేవస్థానంలో పనిచేస్తున్న వారిలో అనేక మందికి సర్టిఫికెట్స్ కూడా లేవన్నారు. డిప్యూటీ ఇంజనీర్ శ్రీహరి రాజు క్లీనర్ గా, ఎక్జ్ క్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరాజు ఎన్.ఎం.ఆర్ గా గతంలో పనిచేసేవారన్నారు. ఇంచార్జి కమిషనర్ గా వ్యవహరిస్తున్న రామచంద్ర మోహన్ అవినీతి పరుడన్నారు.

**పల్లా ఆదివారం ఉదయం 11 గంటల హోటల్ దశపల్లా లో చర్చకు సిద్ధం**

తనను వైసీపీ కోవర్ట్ అని రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ ఆరోపించారని.. ఇదే విషయమై శుక్రవారం చర్చకు సిద్ధం అని ప్రకటించానన్నారు. అయితే పల్లా గాని అతని అనుచరులు గాని వేదికను ఏర్పాటు చేయలేదన్నారు. ఈ నేపథ్యంలోనే ఆదివారం 11 గంటల హోటల్ దశపల్లా లో చర్చకు సిద్ధంగా ఉంటానన్నారు. అప్పుడు కూడా చర్చకు రాకపోతే మాత్రం కోవర్ట్ అంశాన్ని నెక్స్ట్ లెవెల్ కు తీసుకు వెళతానని రామ్ తెలిపారు.

**ఎమ్మెల్యే వంశీతో బి.వి.రామ్ భేటీ**

విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ తో శుక్రవారం భేటీ అయ్యారు. దక్షిణ నియోజకవర్గంలో మీ స్థాయిని తగ్గించేందుకు ఎన్టీఆర్ వైద్య సేవ చైర్మన్ సీతంరాజు సుధాకర్ ప్రయత్నం చేస్తున్న విషయం.. టీడీపీ, జనసేన పార్టీల అధినేతలకు తెలియజేయాలని.. ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ కి రామ్ సూచించారు. ఈ విషయంపై తాను కూడా ప్రత్యేకంగా దృష్టి పెడతానని ఎమ్మెల్యే వంశీకృష్ణ తెలియజేశారని రామ్ పేర్కొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయిన వాళ్ల పేర్లు బయటపెట్టాలి.

**వలిగొండ,మే 02(ప్రజాక్షేత్రం):**

యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల పరిధిలోని ఆరూరు గ్రామం ఇందిరమ్మ ఇండ్ల కోసం దయచేసి కోరుకునేది ఏమనగా ఫస్ట్ పేజ్ లో భూమి ఇల్లు లేని నిరుపేదలకు ఇవ్వాలి కానీ పార్టీలోకి కొత్తగా వచ్చిన వారు సిఫారసు చేసిన వారికి ఇండ్లు మంజూరు చేస్తున్నారని తెలుస్తుంది.కానీ చాలా కాలం నుంచి పార్టీలో పనిచేసిన కార్యకర్తలకు భూమి ఇల్లు లేని వారు ఉన్నారు కావున దయచేసి ఇల్లు భూమి లేని వారికి పార్టీ కోసం పనిచేసిన వారికి ఇవ్వాలని కోరుకుంటున్నాము.ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీ మారిన వాళ్లకే ప్రాధాన్యత ఇవ్వటం కరెక్ట్ కాదు.ఎప్పటికీ గోడ మీద ఉన్న వాళ్లకు న్యాయం జరుగుతుంది. మొదటి నుంచి ఉన్న నికాసైన కార్యకర్తకు న్యాయం జరుగుతలేదు.గ్రామానికి ఇందిరమ్మ ఇల్లు ఎవరి పేర్లు రాశారో కూడా చెప్పడం లేదు ఎందుకు పేర్లు దాచి పెడుతున్నారు.తక్షణమే ఇది పరిశీలన కాంగ్రెస్ మండల నాయకులు జిల్లా నాయకులు చేయగలరు.కాంగ్రెస్ పార్టీ గెలిచిన తర్వాత పార్టీలో చేరిన వారికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు.ఏ ప్రోగ్రాం జరిగిన ముందు ముందు నిలబడుతున్నారు. కొత్తగా పార్టీలో చేరిన వారు ఫోటోల గాని ఎక్కడ ప్రోగ్రాం జరిగిన ముందు ముందు పొయ్యి నిలబడుతున్నారు. ఫోటోలకు ఫోజులిస్తున్నారు ఏ కార్యక్రమానికైనా వాళ్లే ముంగట నిలబడుతున్నారు . సంవత్సరాలుగా అధికారం లేకపోయినా పార్టీలు మారలేదు పార్టీకి అండగా ఉంటూ పార్టీకి కోసం పనిచేసిన నికాసైన కార్యకర్తలకు న్యాయం జరగటం లేదు ముందు నుంచి ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలు కష్టపడి పార్టీ గెలిచిన వారికి గుర్తింపు లేకుండా చేస్తున్నారు అని వెలిమినేటి పెంటయ్య, కొడతల కర్ణాకర్,చిలకమర్రి శ్రీను,రెబ్బాసు సత్తయ్య, సుంకుశాల నరసింహ,అనంత ఆచారి,ఐలపాక స్వామి, పోలేపాక నరసింహ,సుక్క ముత్యాలు,మధు ఆకుల మత్స్యగిరి,రేఖ మత్స్యగిరి, కాచరబోయిన మహేష్,సుక్క ముత్యాలు,నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# వేసవిలో.. అమృతం ఈ డ్రింక్!

**ప్రజాక్షేత్రం డెస్క్:**

వేసవి వచ్చిందంటే చాలు, శరీరాన్ని చల్లబరిచే డ్రింక్స్‌కు బాగా డిమాండ్ ఉంటుంది. కొబ్బరి నీళ్లు, మజ్జిగ వంటివి శరీరానికి చలువను ఇవ్వడంతో పాటు ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తాయి. అయితే, తాటి కల్లు వేసవిలో ఒక అద్భుతమైన అమృతంలా పనిచేస్తుంది. ఈ సహజ సిద్ధమైన పానీయం మనకు ఎలా ఉపయోగపడుతుందో ఇప్పుడు తెలుసుకుందాం.

**తయారీ విధానం**

తాటి చెట్టు పుష్పగుచ్ఛం నుండి ఉదయాన్నే సేకరించిన సహజమైన తాటి కల్లుని కుండల్లో నిల్వ చేస్తారు. ఇది ఒక సహజమైన డ్రింక్ కాబట్టి దీనిని ఆల్కహాల్‌గా పరిగణించరు. అంతేకాకుండా, ఇది మన శరీరానికి ఒక దివ్య ఔషధంలా పనిచేస్తుంది.

**పోషకాలు**

తాటి కల్లులో విటమిన్ సి, బి విటమిన్లు, కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం, ఐరన్, జింక్, ఫైబర్, ఫాస్పరస్ వంటి ఎన్నో పోషకాలు నిండి ఉన్నాయి. ఈ ఖనిజాలు మరియు విటమిన్లు వేసవి కాలంలో మన శరీరాన్ని శక్తివంతంగా ఉంచడానికి మరియు ఆరోగ్యాన్ని కాపాడటానికి ఎంతో ముఖ్యమైనవి.

**ఆరోగ్య ప్రయోజనాలు**

**1. రోగ నిరోధక శక్తిని పెంచుతుంది**

తాటి కల్లులో విటమిన్ సి పుష్కలంగా ఉండటం వల్ల ఇది మన రోగనిరోధక వ్యవస్థను బలపరుస్తుంది. వేసవిలో వచ్చే జ్వరం, ఇతర ఇన్ఫెక్షన్ల వంటి సమస్యల నుండి మనల్ని రక్షిస్తుంది. అలాగే, ఇందులో ఉండే పొటాషియం వంటి ఎలక్ట్రోలైట్లు శరీరంలో నీటిని నిల్వ ఉంచి డీహైడ్రేషన్‌ను నివారిస్తాయి. సహజ చక్కెరలు తక్షణ శక్తిని అందించి, వేడిలో కూడా మనల్ని తాజాగా ఉంచుతాయి.

**2. చర్మ ఆరోగ్యాన్ని కాపాడుతుంది**

తాటి కల్లులో ఉండే యాంటీఆక్సిడెంట్లు మరియు విటమిన్లు చర్మ కణాలను దెబ్బతీసే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతాయి. అంతేకాకుండా, ఇది చర్మంలో కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుతుంది. దీనివల్ల వేసవి కాలంలో ఎండ వేడిమి నుండి చర్మాన్ని కాపాడుకోవచ్చు. చర్మం మృదువుగా, ఆరోగ్యంగా ఉంటుంది.



**3.ఎముకలను బలపరుస్తుంది**

కాల్షియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు తాటి కల్లులో సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఎముకలను దృఢంగా చేస్తాయి. ఆస్టియోపోరోసిస్ వంటి ఎముక సంబంధిత వ్యాధులు రాకుండా సహాయపడతాయి.

**4.వేడి నుండి ఉపశమనం కలిగిస్తుంది**

తాటి కల్లు మన శరీరం యొక్క ఉష్ణోగ్రతను సమతుల్యం చేస్తుంది. ఇది వడదెబ్బ, వేడి వల్ల వచ్చే ఇతర సమస్యల నుండి మనల్ని కాపాడుతుంది. తద్వారా శరీరం చల్లగా ఉంటుంది.

## జీవీఎంసీ జోన్5లో ప్లాన్ కి విరుద్ధంగా అక్రమ భవన నిర్మాణం..

**టౌన్ ప్లానింగ్ అధికారులకు భారీగా మామూళ్ళు...**

**విశాఖపట్నం,మే 2(ప్రజాక్షేత్రం):** జీవీఎంసీ జోన్5లో ప్లాన్ కి విరుద్ధంగా అక్రమ భవన నిర్మాణం జరుగుతోంది.ఈ నిర్మాణంలో టౌన్ ప్లానింగ్ అధికారులకు భారీగా మామూళ్ళు అందడంతో చూసి చూడనట్టు వ్యవహరిస్తూ ఉండడం గమనార్హం.ఇదంతా ఎక్కడో కాదండోయ్,జీవీఎంసీ జోన్ 5 పరిధిలోని డిమార్ట్ వెనుక ఫ్లోర్ కు ఒక యూనిట్ మాత్రమే పరిమిషన్ తీసుకొని, ప్లాన్ కి విరుద్ధంగా బిల్డర్ ఫ్లోర్ కు మూడు ఫ్లాట్ల నిర్మాణాన్ని చేపడుతున్నారు. పైగా ఒక్కొక్క ఫ్లాటు కు మూడు బెడ్ రూమ్ లు చొప్పున నిర్మిస్తున్నాడు.ప్లానుకి పూర్తిగా విరుద్ధంగా నిర్మాణం జరుగుతున్న,స్థానిక సచివాలయం ప్లానింగ్ సెక్రటరీ జోనల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఏసీపీ శాస్త్రి, టీపీఓ ప్రవీణ్,టి పి ఎస్ సూర్యనారాయణ కలిసి బిల్డర్ తో కుమ్మక్కైనట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి.నిర్మిస్తున్న భవనానికి సైడ్ స్టెర్ కేసుకు, సెంట్రల్ స్టెర్ కేస్ కు కూడ జీవీఎంసీ నుంచి పర్మిషన్ లేదు. ఇచ్చిన ప్లాను కు విరుద్ధంగా బిల్డర్ తనకు లాభసాటిగా ఉండేలా నిర్మాణపు పనులు చకచకామని చేసేస్తున్నాడు.విషయం స్థానిక సచివాలయం సిబ్బందికి తెలిసిన పెద్ద తలకాయలు ఇందులో ఉండడంతో వారు ఈ విషయంలో జోక్యం చేసుకోవడం లేదు.కారణం బిల్డర్ నుంచి వీరికి కొంత మొత్తం సమర్పించినట్లుగా తెలుస్తోంది.ఈ నేపథ్యంలోనే బిల్డర్ తనకు నచ్చిన విధంగా భవన నిర్మాణం చేపట్టాడు.ఈ భవనం విషయంలో స్థానికంగా కొంతమంది జోనల్ కార్యాలయంలోని టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది. కానీ ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు.కారణం బిల్టర్ తో లాలూచీ పడ్డడమే కారణమని తెలుస్తుంది. ఫలితంగా జీవీఎంసీకి రావలసిన లక్షలాది రూపాయల ఆదాయానికి గండి పడుతుంది. ప్రస్తుతం నిర్మిస్తున్న భవన విషయంలో అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించాలని ప్లాన్ కు విరుద్ధంగా నిర్మిస్తున్న నిర్మాణంపై అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.





## ప్రైవేట్ స్కూల్లో ఉచిత విద్య ఈసారైనా అమలవుతుందా?

- **హైకోర్టు ఆదేశాలతో 25 శాతం ఉచిత సీట్లపై పేద ప్రజల ఆశలు**
- **గత కొన్నేళ్లుగా రాష్ట్రంలో అమలు కాని విద్యాహక్కు చట్టం**
- **వేలకు వేలు ఫీజులు కట్టలేక పేదల అవస్థలు**

**తెలంగాణ బ్యూరో 30(ప్రజాక్షేత్రం):**

విద్యాహక్కు చట్టం2009 ప్రకారం ప్రైవేటు పాఠశాలల్లో 25 శాతం సీట్లను దివ్యాంగులు, నిరుపేదలకు కేటాయించి ఉచిత విద్యను అందించాలని నిబంధనలు చెబుతున్నాయి. వాటి అమలు మాత్రం మొన్నటి వరకు పేపర్లకే పరిమితమైంది. తాజాగా 2025 జూన్ నుంచి తెలంగాణ రాష్ట్రంలో విద్యాహక్కు చట్టం అమలు చేస్తామని హైకోర్టుకు ప్రభుత్వం లిఖిపూర్వకంగా తెలిపిన నేపథ్యంలో విధివిధానాల తయారీకి కసరత్తు మొదలు పెట్టింది. దీంతో పేద ప్రజల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఇన్నాళ్లూ దక్కని హక్కు ఇక తమకు చేరబోతుందనే సంతోషం నిరుపేద బలహీన వర్గాల కుటుంబాల్లో కనిపిస్తోంది.

**15 ఏళ్లుగా నిరీక్షణ**

2009లో విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయగా, సెక్షన్ 12(1)(సీ) ప్రకారం ప్రైవేటు స్కూళ్లలో ఉచితంగా 25 శాతం మంది పేద పిల్లలను చదివించాలని అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆదేశాలు జారీచేసింది. భారత రాజ్యాంగంలోని ఉచిత నిర్బంధ విద్యలో భాగంగా ఈ చట్టాన్ని పక్కాగా కార్యాచరణలో చూపించాలి.

**జీవో 44 ప్రకారం**

అనాథలు, ఎయిడ్స్ బాధిత చిన్నారులకు, దివ్యాంగులకు 5 శాతం, బీసీ, మైనారిటీ, ఇతర వర్గాల పిల్లలకు 6 శాతం, ఎస్సీలకు 10 శాతం, ఎస్టీలకు 4 శాతం సీట్లు అందించాలని అప్పటి ప్రభుత్వం నిర్ణయించింది. అయినా ఎక్కడా ఈ విధానం ఇప్పటివరకూ అమలవడం లేదు. పాఠశాలల యాజమాన్యాలు పిల్లల తల్లిదండ్రుల నుంచి ముక్కుపిండి మరీ వేలకు వేల ఫీజులు వసూలు చేస్తున్నా విద్యాశాఖ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు.

**విద్యాహక్కు చట్టం అమలైతే**

ఒక్క ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోనే 850 వరకు ప్రైవేటు స్కూల్స్ ఉన్నాయి. వాటిలో సుమారుగా 2.37 లక్షల మంది విద్యార్థులు వేల ఫీజులు చెల్లించి చదువుతున్నారు. ఒక్కో ప్రైవేటు పాఠశాలలో తక్కువలో తక్కువ 200 నుంచి 1200 మంది విద్యార్థులు ఉంటున్నారు. అందులో నుంచి 25 శాతం సీట్లు ఉచితంగా కేటాయిస్తే ఉమ్మడి జిల్లాలో 40 వేల నుంచి 50 వేల మంది నిరుపేద విద్యార్థులకు పెద్ద ఎత్తున ప్రయోజనం చేకూరే అవకాశం ఉంటుంది. ప్రైవేటు స్కూల్స్ ఇకపై ఉచితంగా సీటు పొందిన విద్యార్థుల పూర్తి వివరాలను ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాల్సి ఉంటుంది.




## లంచంతో ఏసీబీకి చిక్కిన ఎక్సైజ్ అధికారి

**వికారాబాద్, మే 02(ప్రజాక్షేత్రం):**

ఓ అధికారికి సంబంధించిన టీఏ బిల్లు పాస్ చేయడం కోసం సంబంధిత అధికారీ నుండి రూ.8వేలు లంచం తీసుకుంటుండగా అవినీతి నిరోధక శాఖ అధికారులు వికారాబాద్ జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేసే శ్రీధర్ ను నగదుతో అదుపులోకి తీసుకున్నారు. ఇందుకు సంబంధించి అవినీతి నిరోధక శాఖ రంగారెడ్డి జిల్లా శాఖ అధికారులు తెలిపిన వివరాలు ప్రకారం... ఓ అధికారికి సంబంధించిన టీఏ బిల్లు పాస్ చేయడం కోసం రూ.8వేలను శ్రీధర్ డిమాండ్ చేయగా, సంబంధిత వ్యక్తి ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో శుక్రవారం సాయంత్రం 4:00 ప్రాంతంలో ఏసీబీ అధికారులు వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో శ్రీధర్ ను నగదుతో పాటు అదుపులోకి తీసుకున్నారు. శ్రీధర్ పై కేసు నమోదు చేసి ఏసీబీ అధికారులు వెంటనే నాంపల్లి న్యాయస్థానం ముందు హాజరు పరచనున్నట్లు పేర్కొన్నారు.






## సాదాబైనామాలో పెద్దఎత్తున సమస్యలు ఈనెల 5 నుంచి 28 జిల్లాల్లో సదస్సులు

- **భూభారతి పైలన్ ప్రాజెక్టు**
- **సాదాబైనామాల్లో పెద్దఎత్తున సమస్యలు**
- **హైదరాబాద్ మినహా అన్ని జిల్లాలోనూ ఈనెల5 నుంచి సదస్సులు**

**తెలంగాణ బ్యూరో మే 02(ప్రజాక్షేత్రం):** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూభారతి పైలట్ ప్రాజెక్టులో రెవెన్యూశాఖకు వచ్చిన దరఖాస్తుల్లో తెల్లకాగితాలపై చేసుకున్న భూ కొనుగోళ్ల ఒప్పందాలు(సాదాబైనామా) క్రమబద్ధీకరణకు సంబంధించి క్షేత్రస్థాయిలో పెద్ద ఎత్తున సమస్యలు నెలకొన్నాయని సమాచారం. ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్వోఆర్2025 భూభారతి చట్టం అమల్లో భాగంగా తొలుత 4 జిల్లాల్లోని ఒక్కో మండలంలో పైలట్ ప్రాజెక్టు అమలు చేస్తున్నారు. దీనికోసం ఏప్రిల్ 17 నుంచి 30 వరకు రెవెన్యూ సదస్సుల పేరుతో ప్రత్యేకంగా కౌంటర్లు ఏర్పాటు చేసి భూ యజమానుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఆయా అర్జీల్లో చాలామేర సాదాబైనామా సమస్యలే ఉన్నాయని తెలుస్తోంది.

**11,630 దరఖాస్తులు**

4 జిల్లాల్లో మొత్తం 11,630 దరఖాస్తులు వచ్చాయి. నారాయణపేట జిల్లా మద్దూరు మండలంలో 1,341, ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో 2,618, కామారెడ్డి జిల్లా లింగంపేటలో 3,702, ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలో 3,969 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో సాదాబైనామా సమస్య పరిష్కరించాలంటూ 2,796 దరఖాస్తులు అందినట్లు రెవెన్యూశాఖ వెల్లడించింది. పాసుపుస్తకాల్లో విస్తీర్ణాల హెచ్చుతగ్గులు, అచ్చుతప్పులు, డిజిటల్ సంతకం తదితర సమస్యలకు సంబంధించి 3,446 దరఖాస్తులు అన్నింటినీ ఏరోజుకారోజు కంప్యూటర్లలో నమోదు చేసిన అధికారులు జూన్ రెండో తేదీలోపు ఈ మండలాల్లోని అన్ని సమస్యలకు పరిష్కారం చూపాలని నిర్ణయించారు.

**ఈనెల 5 నుంచి మిగిలిన 28 జిల్లాల్లోనూ**

భూభారతిపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు పైలట్ మండలాల్లో రోజుకు రెండు గ్రామాల్లో జిల్లా కలెక్టర్ నేతృత్వంలో బృందాలు సదస్సులు నిర్వహించారు. తహసీల్దార్ , డిప్యూటీ తహసీల్దార్ల నేతృత్వంలో ఆరుగురు సభ్యులతో రెండు బృందాలు పాల్గొన్నాయి. హైదరాబాద్ మినహా మిగిలిన జిల్లాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలన్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాలతో రెవెన్యూశాఖ ప్రణాళిక రూపొందించింది. ఈ మేరకు ఈ నెల 5 నుంచి మిగిలిన 28 జిల్లాల్లోనూ ఒక్కో మండలం చొప్పున పైలట్ ప్రాజెక్టుగా తీసుకునేందుకు నిర్ణయించింది. భూభారతి చట్టంతో రైతుల సమస్యల పరిష్కారానికి వీలుగా ఉన్న సెక్షన్లపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని నిర్ణయించారు. ఈ మేరకు ఏప్రిల్ 1730 మధ్య సదస్సులు (హైదరాబాద్ జిల్లా మినహా) నిర్వహించారు. బుధవారం నాటికి 555 మండలాల్లో అవగాహన సదస్సులు పూర్తిచేసినట్లు రెవెన్యూశాఖ తెలిపింది. మంత్రి పొంగులేటి 45 సదస్సుల్లో పాల్గొన్నారు.


**ప్రజల నుంచి అనూహ్య స్పందన**

రాష్ట్ర ప్రభుత్వం దార్శనికతతో తీసుకొచ్చిన భూభారతి చట్టం విప్లవాత్మక మార్పునకు నాంది పలకనుందని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటనలో చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి చేతులమీదగా గత నెల 14న ప్రారంభమైన చట్టంపై ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. ప్రజలే కేంద్ర బిందువుగా, ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ఈ చట్టం ఉందన్నారు. కొత్త చట్టంతో జిల్లాల్లో తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రజలు విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ధరణితో వారు అనుభవించిన బాధలను సదస్సుల్లో మంత్రి పొంగులేటి వ్యక్తం చేశారు. ఇకపై ఏ రైతూ కోర్టుల చుట్టూ తిరగాల్సిన పనిలేకుండా రెవెన్యూ కార్యాలయంలోనే సమస్యలకు పరిష్కారం లభిస్తోందన్నారు. ప్రజల వద్దకే అధికారులు వచ్చి పైసా ఖర్చు లేకుండా పరిష్కరించే విధానం నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. పైలట్ ప్రాంతాల్లో కోర్టుల్లో ఉన్న సమస్యలు కాకుండా మిగిలినవన్నీ జూన్ 2 నాటికి పరిష్కరిస్తామన్నారు. చట్టం తీసుకొస్తే సరిపోదన్నారు. అది పూర్తిస్థాయిలో అమలైనప్పుడే రైతులకు నిజమైన న్యాయం లభిస్తోందన్నారు. ఆదిశగా మా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకున్నామని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.

## విద్యార్థులకు ఇస్తానన్న విద్యా జ్యోతి పథకం ఎక్కడ

**బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజు**

**రాజేంద్రనగర్,మే 2 (ప్రజాక్షేత్రం):** విద్యార్థులకు పరీక్షలు అయిపాయే... రాసిన పరీక్ష ఫలితాలు కూడ వచ్చే మరి.. విద్యార్థులకు ఇస్తానన్న విద్య జ్యోతి పథకం ఎక్కడ అని బీజేఎంసీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డిని కోరారు. శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజు మాట్లాడుతూ....గతంలో ఎలక్షన్ ప్రచారం లో భాగంగా 11వ డిక్లరేషన్ విద్య జ్యోతి పథకం ప్రకటించిన విషయం అందరికి తెలిసిందే కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడిచినప్పటికి ఈ పథకం మాత్రం ఇంతవరకు జాడలేదు ప్రతి ఒక ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు పదవ తరగతి అయితే పదివేల,డిగ్రీ పాస్ అయితే ఇరువై ఐదువేల పీజీ పాస్ అయితే లక్ష రూపాయలు ఎంఫిల్ పీహెచ్డీ ఉత్తీర్ణులైన విద్యార్థులకు అయితే ఐదు లక్షలు ఇస్తాము అని సభలో ప్రకటన చేశారు.కానీ



ఇంత వరకు ఆ పథకం గురించి ఎలక్షన్ ప్రచారం తర్వాత ఎక్కడ ఈ యొక్క పథకం ప్రస్తావన లేదు ,డిక్లరేషన్ లో ఇస్తానన్న హామీలను మరచి ముఖ్యమంత్రి కాలయాపన చేస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు.ఇకనైనా ఇస్తానన్న విద్యా జ్యోతి పథకం ద్వారా ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు డబ్బులు తక్షణమే మంజూరు, పెండింగ్ స్కాలర్షిప్స్ కూడా విడుదల చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వాని డిమాండ్ చేశారు.



## టైక్వాండో ఛాంపియన్ అబ్దుల్ ఖలీల్ కు అభినందనలు వెల్లవ

**రాజేంద్రనగర్,మే 2 (ప్రజాక్షేత్రం ):** ఆల్ కాలనీస్ ఫెడరేషన్ ఆఫ్ (బీజేఎంసీ) సభ్యులు వినయ్ రెడ్డి,నదీమ్, నరేందర్ బాబు,రాధాకృష్ణ,మే డే సందర్భంగా భారత టైక్వాండో ఛాంపియన్ అబ్దుల్ ఖలీల్ ను నార్సింగి తన నివాసంలో గత నెల ఏప్రిల్ 12 13 తేదీలలో మాంచెస్టర్ యూకే జరిగిన బ్రిటిష్ ఓపెన్ టైక్వాండో ఛాంపియన్షిప్ లో ఒక బంగారు పతకం రెండు రజితాలు ఒక కాంస్య పథకం అలాగే చాంపియన్స్ ట్రోఫీని సాధించినందుకు శుక్రవారం నాడు అభినందనలు తెలిపి ఘనంగా సత్కరించారు. టైక్వాండోలో 11 సార్లు గిన్నిస్ వరల్డ్ రికార్డ్ గా నిలచి, యూఎస్ఏ యూకే మలేషియా నుండి పదిసార్లు అంతర్జాతీయ టైక్వాండో ఛాంపియన్ గా నిలిచినట్లు ఖలీల్ వారికి వివరించారు. ఇతర ఇతర దేశ విదేశాలలో ఎన్నో పథకాలు సాధించి ఛాంపియన్ గా నిలిచినట్లు ఆయన స్పష్టం చేశారు.ఇక రాబోయే ఒలంపిక్స్ లో అబ్దుల్ ఖలీల్ బంగారు పతకాన్ని మరిన్ని ఛాంపియన్షిప్ లను గెలుచుకోవాలని ఆల్ కాలనీస్ ఫెడరేషన్ బీజేఎంసీ బృందం ఆకాంక్షించారు.



## పంచాయతీ గా బోటిగూడ గ్రామం

**పంచాయతి కార్యాలయం ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**రాజేంద్రనగర్,మే 2 (ప్రజాక్షేత్రం):** రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల పరిధిలోని రామాంజపూర్ బోటిగూడ గ్రామం అనుసంధానం గా ఉండే ఇప్పుడు బోటిగూడ గ్రామ పంచాయతీగా ఏర్పడిన సందర్భంగా నూతన పంచాయతిగా విధులు నిర్వహించెందుకు ప్రారభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పంచాయతీ భవనాన్ని శుక్రవారం ప్రారంభిచారు. ఎన్నో ఏండ్ల బాధలు తిరాయని,వృద్ధులు, వికలాంగులు పింఛన్ డబ్బులకు,రేషన్ బియ్యనికి రామాంజపూర్ వెళ్లే అవస్థలు తప్పయని,దీనికి పూర్తిగా సహాయ, సహకారం అందజేసిన ఎమ్మెల్యే కు బోటిగూడ గ్రామ ప్రజలు వారి సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. వారిని శాలువా,పూల మాలలాతో సత్కారిచారు.అనంతరం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ...... గ్రామస్తులు పట్టు పట్టి బోటిగూడ గ్రామపంచాయతి గా ఏర్పాటు చేసుకున్నందుకు వారికి అభినందనలు తెలిపారు. ఇకనుంచి బోటి గూడ గ్రామస్తులు అందరూ ఐక్యత తో ఉండి వచ్చే ఎన్నికల్లో పోటీ లేకుండా ఏకగ్రీవంగా పంచాయతీ పాలకవర్గం ఎన్నుకోవాలని,చిన్న గ్రామాన్ని స్వచ్ఛ గ్రామం గా తీర్చిద్దికోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ రవి గౌడ్,వైస్ చైర్మన్ ప్రభు సాగర్, మాజీ జడ్పీటీసీ తన్వి రాజ్,ఎంపీడీఓ, ఎంపీవో ,స్పెషల్ ఆఫీసర్, సెక్రటరీ,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# కస్టడీలోకి అఘోరి..

**మూడు రోజులు కోరిన మోకిలా పోలీసులు**

**శంకర్ పల్లి మే 02(ప్రజాక్షేత్రం):** ఓ మహిళను మోసగించి జైలుకెళ్లిన అఘోరిని కోర్టు అనుమతితో మోకిల పోలీసులు శుక్రవారం కస్టడీకి తీసుకుని విచారించారు. అఘోరి నీ మూడు రోజుల కస్ట డి కోరుతూ చేవెళ్ల కోర్టులో పోలీబసులు పిటిషన్ వేయగా కోర్టు ఒకరోజు అనుమతించింది. కోర్టు అనుమతి మేరకు శుక్రవారం అఘోరిని చంచల్ గూడ జైలు నుంచి మోకిల పోలీస్ స్టేషన్ కు తరలించారు. అఘోరి (శ్రీనివాస్) ని శుక్రవారం 10 గంటల సమయంలో మోకిలా పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చారు. మోకిలా సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరబాబు డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ సమరం రెడ్డిల ఆధ్వర్యంలో సుమారు నాలుగు గంటల పాటు విచారించారు.

పూజలు చేస్తానని మహిళ నుంచి రూ.9.80 లక్షలు తీసుకోవడంతో మోకిలా పోలీస్ స్టేషన్లో కేసు నమోదైన విషయం తెలిసిందే. మహిళను మోసగించిన కేసుకు సంబంధించి అఘోరిని పలు ప్రశ్నలు వేసినట్లు తెలిసింది. ప్రగతి రిసార్ట్ లోని మహిళతో ఎన్ని రోజులు గా పరిచయం ఉంది? ఆమె నుంచి డబ్బులను ఏ విధంగా తీసుకున్నారు? నగదు రూపంలో తీసుకున్నారా? చెక్కు రూపంలో తీసుకున్నారా?ఆన్లైన్ రూపంలో తీసుకున్నారా? అంటూ పోలీసులు ప్రశ్నించినట్లు తెలిసింది.

ప్రగతి రిసార్ట్ లోని మహిళ ఇంట్లో ఎన్ని రోజులు ఉన్నారు? ఏమేమి పూజలు చేశారు? మహిళ నుంచి వాస్తవానికి ఎన్ని డబ్బులు తీసుకున్నారు? ఆ డబ్బులు ఏం చేశారు? పోలీసులు అడిగిన ప్రశ్నలకు అఘోరీ సంతృప్తికరమైన సమాధానాలు ఇచ్చినట్లు పోలీసుల ద్వారా తెలిసింది. కేసుకు సంబంధించి సీన్ ఆఫ్ రీ కన్స్ట్రక్షన్ లో భాగంగా మధ్యాహ్నం రెండు గంటల సమయంలో పోలీసులు అఘోరి పై ఫిర్యాదు చేసిన మహిళ ఇంటికి తీసుకెళ్లారు. మహిళ నివాసం ఉంటున్న ప్రగతి రిసార్ట్ లోని ఆమె ఇంటికి తీసుకెళ్లి కొన్ని ప్రశ్నలు వేసినట్లు సమాచారం. అక్కడి నుంచి చేవెళ్ల ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించారు. తదనంతరం చేవెళ్ల కోర్టు ఇన్చార్జిగా ఉన్న షాద్ నగర్ ఫస్ట్ క్లాస్ జ్యూడిషల్ మెజిస్ట్రేట్ ఎదుట పోలీసులు అఘోరిని హాజరుపరిచారు. అనంతరం చంచల్ గూడ జైలుకు తరలించారు.






# మద్యం మత్తులో గొడవ.. గాయపడిన యువకుడు మృతి

**కూకట్ పల్లి మే 02(ప్రజాక్షేత్రం):** 25 రోజుల క్రితం వైన్స్ పర్మిట్ రూమ్ లో జరిగిన గొడవలో గాయపడిన యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ సంఘటన కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని దారువల వైన్స్ వద్ద ఈ నెల 5వ తేదీన గాజుల రామారం కు చెందిన ధనుష్(21) తన మిత్రుడి తో కలిసి మద్య సేవించడానికి వెళ్ళాడు. పర్మిట్ రూమ్ లో మద్యం సేవిస్తున్న సమయంలో అక్కడే మద్యం సేవిస్తున్న కేశవ్, అతడి స్నేహితులతో గొడవ జరిగింది. మద్యం మత్తులో ఇరువురు తీవ్రంగా కొట్టుకున్నారు. ఈ క్రమంలో కేశవ్ ధనుష్ పై దాడి చేశాడు. రాత్రి ఇంటికి వెళ్ళిన ధనుష్ అర్ధరాత్రి కడుపులో నొప్పి అని చెప్పడంతో కుటుంబ సభ్యులు ధనుష్ ను కూకట్ పల్లిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. పరిస్థితి విషమించడంతో పంజాగుట్టలోని నిమ్స్ ఆస్పత్రిలో చేర్పించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ధనుష్ గురువారం రాత్రి మృతి చెందాడు. పర్మిట్ రూంలో కేశవ్ అనే యువకుడు ధనుష్ ను కొట్టడంతోనే ధనుష్ తీవ్రంగా గాయపడి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు తో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సీఐ రాజేష్ తెలిపారు.



# సికింద్రాబాద్ వెళ్లిన కేసీఆర్..ఎందుకంటే

**హైదరాబాద్ మే 02(ప్రజాక్షేత్రం):** బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ ఇవాళ ఎర్రవెల్లిలోని ఆయన ఫామ్‌హౌస్ నుంచి బయటకొచ్చారు. అమెరికా వీసా కోసం సికింద్రబాద్‌లోని కాన్సులేట్ ఆఫీస్‌కు వెళ్లారు. ఆయన వద్దనున్న డిప్లమాటిక్ పాస్‌పోర్ట్‌ను సబ్మిట్ చేసి సాధారణ పాస్‌పోర్ట్‌ను తీసుకునేందుకు సికింద్రబాద్‌లోని పాస్‌పోర్ట్ కార్యాలయానికి వచ్చారు. కేసీఆర్ వెంట మాజీ రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఉన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేత

**సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్**

**సిద్దిపేట మే 02(ప్రజాక్షేత్రం):**తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు చేసిన కులగణన పాలసీని కేంద్ర ప్రభుత్వం అమలు చేసేందుకు అనుసరిస్తూ ఉంది అని సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్ధిపేట లోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో సిద్ధిపేట నియోజకవర్గ ప్రజలకు 150 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద చెక్కులను సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అందజేశారు. ఈ సందర్భంగా సిద్ధిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ కుల గణన సర్వే పై బిఆర్ఎస్ బిజెపి నాయకులు ఇష్టం వచ్చినట్లుగా హేళన చేశారు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేను అందరూ స్వాగతిస్తున్నారు అని అన్నారు. ఇది కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం విజయం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు వెళుతున్నందుకు కులగనన చేసినందుకు రాహుల్ గాంధీ గారు కితాబు నివ్వడం ఆనందంగా ఉంది అని అన్నారు. రాహుల్ గాంధీ గారి స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి సాధిస్తుంది అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కులగణన చేయడం అద్భుతం అని ఇంత మంచి కార్యక్రమం చేసినందుకు దేశంలోని ప్రజలు ఆయనను దీవించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంలో సుభిక్షంగా ఉంటారు అని అన్నారు. మరో 10 సంవత్సరాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అందరూ ఆశీర్వదించాలి అని అన్నారు. గత ప్రభుత్వంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా రేవంత్ రెడ్డి గారు చేసి చూపించారు అని అన్నారు. దేశంలోనే అన్ని వర్గాలు సంతోషంగా ఉండాలంటే రాహుల్ గాంధీ ప్రధాని కావాలి అని అన్నారు. దేశ ప్రజలంతా రాహుల్ గాంధీ గారిని ఆశీర్వదించాలి అని కోరారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో కుల గణన సాధించడంలో ముందు ఉందని ప్రకటించినందుకు రాహుల్ గాంధీ గారి ఫ్లెక్సీ కి పాలభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో బొమ్మల యాదగిరి ముద్దం లక్ష్మి గంప మహేందర్ రావు మార్గ సతీష్ గౌడ్ సాకి ఆనంద్ రియాజుద్దీన్ అయ్యావుల ఎల్లం షాబుద్దీన్ సంతోష కలిముద్దీన్ గోపికృష్ణ వహాబ్ రషీద్ తదితరు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు








# లింగంపల్లిలో తీరనున్న ప్రయాణీకుల ట్రాఫిక్ తిప్పలు

**రామచంద్రాపురం మే 02(ప్రజాక్షేత్రం):** బీహెచ్ఈఎల్ లింగంపల్లి చౌరస్తా కూడలి అంటేనే ట్రాఫిక్ తో కూడుకున్నది. నిత్యం ఈ రూట్లో ప్రయాణించే ప్రయాణికుల ఎంతో ఇబ్బందులు పడుతూ ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా ట్రాఫిక్ సమస్యతో ఇబ్బందులు పడుతున్న ప్రయాణీకులకు ఈ ట్రాఫిక్ తిప్పలు తీరనున్నాయి ఫ్లై ఓవర్ ప్రారంభోత్సవానికి రెడీ అయింది. ఈ నెల 5న కేంద్ర మంత్రి శ్రీ నితిన్ గడ్కరి చేతుల మీదుగా జరగనున్న బిహెచ్ఈఎల్ ఫ్లైఓవర్ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని, అధికారులు, ఇంజినీర్లు సంబంధిత శాఖల ప్రతినిధుల తో కలిసి ఏర్పాట్లను స్థానిక మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు సమీక్షించారు. అన్ని శాఖల అధికారులు తగిన ఏర్పాట్లు చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు. అనంతరం హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాల్సిందిగా సూచించారు.



# అనుమానాస్పద స్థితిలో ఎలక్ట్రికల్ టెక్నీషియన్ ఆత్మహత్య

**పెద్దేముల్ మే 02(ప్రజాక్షేత్రం):** సోలార్ పవర్ ప్లాంటులో ఎలక్ట్రికల్ టెక్నీషియన్ ఉరేసుకొని అనుమానాస్పదంగా మృతి చెందిన సంఘటన పెద్దేముల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్ళితే పెద్దేముల్ మండల పరిధిలోని గోపాల్ పూర్ గ్రామానికి చెందిన రాజశేఖర్ రెడ్డి అనే యువకుడు, ఇందూర్ సోలార్ పవర్ ప్లాంట్ లో ఎలక్ట్రిషన్ టెక్నీషియన్ గా వర్క్ చేస్తున్నాడు. కాగా గురువారం రాత్రి నైట్ డ్యూటీ ఉండటంతో యధావిధిగా డ్యూటీకి వచ్చాడు. శుక్రవారం తెల్లారేసరికి సోలార్ పవర్ ప్లాంట్ లో ఉరివేసుకొని వేలాడుతూ కనిపించడం పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని కుటుంబ సభ్యులు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.




# హబ్సిపూర్లో ఘనంగా ముత్యాల పోచమ్మ బోనాల జాతర ఉత్సవాలు

**దుబ్బాక,మే 02(ప్రజాక్షేత్రం):** సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలంలోని హబ్సిపూర్ గ్రామంలో ముత్యాల పోచమ్మ బోనాల ఉత్సవ కార్యక్రమం నాలుగో వార్షికోత్సవ సందర్భంగా అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ప్రతి ఇంటి నుండి మహిళలు అంగరంగ వైభవంగా బైండ్ల పోతారాజులతో కలిసి బోనాలను ఊరేగింపుగా డప్పు చప్పులతో బోనాలను ఘనంగా నిర్వహించారు.అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఐదు సంవత్సరాల ఒక్క సారీ బోనాల ఉత్సవాలు భాగంగా పాడిపంట సల్లగా ఉండాలని వారి కుటుంబాలు వారు సుఖసంతోషాలతోని ఉండాలని భగవంతుని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం పెద్దలు,సభ్యులు,బూరుగుల భూమయ్యశోభారాణి,చేతన్ పరశురాములు,అభి,బంధువులు చంద్రకళ.,నరేందర్ ఆస రాజు,సోనీ,రత్నయ్య వజ్రవ్వ తదితరులు ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు.



# మోడల్ స్కూల్స్‌లో ఇంటర్ ఫస్టియర్ ప్రవేశాలు.. ఆన్ లైన్ లో ధరఖాస్తులు

**తెలంగాణ బ్యూరో మే 02(ప్రజాక్షేత్రం): రాష్ట్రంలోని** మోడల్ స్కూల్స్‌లో 202526 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్ ఫస్టియర్ లో ప్రవేశాలకు షెడ్యూల్ విడుదలైంది. టైన్త్ క్లాస్ పూర్తయిన విద్యార్థుల నుండి ఎటువంటి ఖర్చు లేకుండా ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించనున్నట్లు మోడల్ స్కూల్స్ అడిషనల్ డైరెక్టర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి గ్రూపులో ఎంపిసి, బైపిసి, ఎంఈసి, సిఇసి నందు 40 సీట్లు ఉన్నట్లు పేర్కొన్నారు. మొదటి దశ ఆన్‌లైన్ దరఖాస్తులకు మే 5 నుంచి 20 వరకు అవకాశం కల్పించారు. మే 22 ను దరఖాస్తు చేసుకున్న విద్యార్థుల జాబితా వెల్లడిస్తారు. మే 26 న మెరిట్, రిజర్వేషన్ల ప్రకారం ఎంపికైన విద్యార్థుల జాబితా తెలియజేస్తారు. మే 27 నుంచి 31 వరకు ఒరిజినల్ సర్టిఫికెట్ల వెరిఫికేషన్ నిర్వహిస్తారు. జూన్ 2 నుంచి తరగతులు ప్రారంభమవుతాయి. దరఖాస్తు చేసుకోవడానికి పూర్తి వివరాలకు https://183.82.97.97/mstg వెబ్ సైట్ ను సంప్రదించాలని సూచించారు.




# దోస్త్ రిజిస్ట్రేషన్లు.. షెడ్యూల్ విడుదల

**తెలంగాణ బ్యూరో మే 02(ప్రజాక్షేత్రం):**రాష్ట్రంలోని అన్ని డిగ్రీ కాలేజీల్లో ప్రవేశాల కోసం డిగ్రీ ఆన్ లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) నోటిఫికేషన్ విడుదలైంది. ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలక్రిష్టా రెడ్డి, కాలేజ్ ఎడ్యుకేషన్ కమిషనర్ దేవసేన శుక్రవారం ఉన్నత విద్యామండలి కార్యాలయంలో షెడ్యూల్ విడుదల చేశారు. అన్ని డిగ్రీ కాలేజీల్లో బకెట్ సిస్టమ్, రిజర్వేషన్లతో ఈ సారి ప్రవేశాలు చేపట్టనున్నట్లు తెలిపారు. మొత్తం 1057 డిగ్రీ కాలేజీల్లో 4,57,722 సీట్ల భర్తీకి తొలిదశ రిజిస్ట్రేషన్లు మే 3 నుంచి ప్రారంభమై మూడు విడతల్లో కొనసాగుతాయని, జూన్ 30 నుంచి తరగతులు ప్రారంభమవుతాయని ఈ సందర్భంగా తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులు డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం తమ హాల్ టిక్కెట్ నంబర్ తో వెబ్ సైట్ https://dost.cgg.gov.in లో ధరఖాస్తు చేసుకోవాలి. ఇంటర్ మార్కుల ఆధారంగా డిగ్రీలో ప్రవేశాలు కల్పిస్తారు.

**మూడు దశల్లో సీట్ల కేటాయింపు..**

డిగ్రీ కాలేజీల్లో సీట్ల భర్తీకి ఫస్ట్ ఫేజ్ రిజిస్ట్రేషన్లు ఈ నెల 3 నుంచి 21 వరకు కొనసాగుతాయి. రూ. 200 చెల్లించి విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఈ నెల 10 నుంచి 22 వరకు వెబ్ ఆప్షన్లు ఇవ్వాలి. మే 29 న ఫస్ట్ ఫేజ్ సీట్ల కేటాయింపు జరుగుతుంది. మే 30 నుంచి జూన్ 6 మధ్యలో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి. సెకండ్ ఫేజ్ రిజిస్ట్రేషన్లు మే 30 నుంచి జూన్ 8 వరకు నిర్వహిస్తారు. రూ. 400 ఫీజు తో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. మే 30 నుంచి జూన్ 9 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పిస్తారు. జూన్ 13 న రెండో దశ సీట్లు కేటాయింపు జరుగుతుంది. జూన్ 13 నుంచి 18 మధ్యలో సెల్ఫ్ రిపోర్టింగు చేయాలి. థర్డ్ ఫేజ్ రిజిస్ట్రేషన్లు జూన్ 13 నుంచి 19 వరకు జరగనున్నాయి. రూ. 400 ఫీజుతో జూన్ 13 నుంచి జూన్ 19 వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. జూన్ 13 నుంచి 19 వరకు వెబ్ ఆప్షన్లు ఇవ్వాలి. జూన్ 23 న మూడో దశ సీట్ల కేటాయింపు ఉంటుంది. జూన్ 23 నుంచి 28 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి. జూన్ 24 నుంచి 28 వరకు డిగ్రీలో సీట్లు పొందిన విద్యార్థులంతా ఆయా కాలేజీల్లో రిపోర్ట్ చేయాలి. జూన్ 30 నుంచి కొత్త విద్యా సంవత్సరానినికి డిగ్రీ కాలేజీల్లో తరగతులు ప్రారంభమవుతాయి. ఫస్ట్ సెమిస్టర్ కి తరగతులు నిర్వహిస్తారు.



# కేంద్ర ప్రభుత్వం కులగణన నిర్ణయం చారిత్రాత్మకం

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్**

ప్రజా క్షేత్రం దుబ్బాక మే 2:దేశంలో జనగణన తో పాటు కులగణన చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వం లోని కేంద్ర మంత్రివర్గ నిర్ణయం చారిత్రాత్మకమైనదని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్ అన్నారు. కుల గణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం పట్ల దుబ్బాకలో బిజెపి మున్సిపల్ అధ్యక్షులు గొల్ల శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్ మాట్లాడుతూ 60 ఏళ్లు దేశాన్ని పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ ఏనాడు కులగణన చేపట్టలేదని, నరేంద్ర మోడీ నాయకత్వంలోని బీజెపి ప్రభుత్వం దేశం లోని అట్టడుగు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం సంక్షేమ పథకాలను వారికి చేరువ చేసేందుకు కుల గణన చేపట్టనుందని అన్నారు. గతంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తమకు అనుకూలంగా సర్వేలు చేపట్టి ప్రజల్లో అనేక రకమైనటువంటి అనుమానాలు ఆందోళనకు అవకాశం కల్పించిందని, ఆ సర్వేల్లో ఎక్కడకూడా పారదర్శకతలేదని ఈనేపథ్యం లో దేశంలోని ప్రజల అభిప్రాయం మేరకు సామాజిక సామరస్యాన్ని దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం కులగణన చేపట్టాలని నిర్ణయించడం మంచి పరిణామం అన్నారు.




దేశంలో కాంగ్రెస్ దాని మిత్రపక్షాలు కుల గణన పేరుతో స్వార్థ రాజకీయాలకు తెర లేపాయని దాన్ని రాజకీయ అస్త్రంగా మలుచుకొని ప్రజల్లో ఆందోళన రేకెత్తించేందుకు కుట్రలు పన్నాయని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని దేశ ప్రజల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో కుల గణన నిర్ణయం తీసుకున్నారని అన్నారు.

కాంగ్రెస్ పార్టీ స్వాతంత్రం వచ్చినప్పటినుండి కుల గణనకు వ్యతిరేకంగా ఉందని వారు అధికారం కోల్పోయిన తర్వాత, బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత కుల గణన పేరుతో దేశంలో అనేక రకమైన కుట్రలు చేస్తూ ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు.

తాజాగా కులగణనపై కేంద్ర ప్రభుత్వం అకస్మాత్తుగా ఈ నిర్ణయం తీసుకోలేదని, గత సంవత్సరం కేంద్ర హోంశాఖ మంత్రి సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటామని చెప్పారని అందుకు అనుగుణంగానే ఈరోజు కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయంతో అట్టడుగు వర్గాల సంక్షేమం కోసం సంక్షేమ పథకాలు అమలు అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మట్ట మల్లారెడ్డి, వెంకట్ గౌడ్, సుంకోజు ప్రవీణ్ కుమార్, గాజుల భాస్కర్, గవ్వల రమేష్, ఆకుల నరేష్, రమణారెడ్డి, బద్రి, నిహాల్ గౌడ్, పుట్ట వంశి, మెరుపుల సాయికుమార్ గౌడ్, నిమ్మ యాదయ్య, పరశురాములు యాదవ్, నాగరాజు, కారంపూరి బాల్ రాజు తదితరులు పాల్గొన్నారు.




# మహిళా చట్టాలపై అవగాహన

**ప్రజాక్షేత్రం, సిద్దిపేట అర్బన్:** మహిళా చట్టాలపై అవగాహన కల్పిస్తూ రక్షణగా సిద్దిపేట షీటీమ్ బృందం నిలుస్తుంది. ఏదైనా సంఘటన జరిగితే మహిళలు మౌనం వీడి పోలీసులకు తెలియపరచాలి. మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరుగుతుంది. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి. అపరిచితుల వ్యక్తుల మాటలు నమ్మవద్దు. ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి అమాయక ప్రజలను చూసి ఇది ఇస్తాము అది ఇస్తామని, కొన్ని డబ్బులు పెడితే ఎక్కువ డబ్బులు వస్తాయి అని మోసం చేసేవారు ఉంటారు జాగ్రత్తగా ఉండాలని సిద్దిపేట రూరల్ పోలీసులు ప్రజలకు సూచించారు. సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంపూర్ గ్రామంలో ప్రజలకు మహిళలకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్, మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత. గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. స్కూల్ వెళ్లే పిల్లల ప్రవర్తన గమనిస్తూ ఉండాలని సూచించారు, సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిది సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దు సూచించారు. పిల్లలను వేసవికాలం అయినందున ఎటుపడితే అటు ఈతకు పంపవద్దని సూచించారు. రాత్రి సమయాలలో ఇంటికి తాళం వేసి ఇంటి ముందర లేదా డాబాపై పడుకునే అలవాటు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మహిళలు వ్యవసాయ పనులపై ఒంటరిగా వెళ్లేటప్పుడు వంటిపై బంగారం ఉంటే దొంగతనం జరిగే అవకాశం ఉంటుంది జాగ్రత్త పడాలి మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే, అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667434 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. అవగాహన కల్పించిన సిద్దిపేట రూరల్ ఏఎస్ఐ పరమేశ్వరి, సిద్దిపేట షీటీమ్ బృందం ఏఎస్ఐ కిషన్, మహిళ కానిస్టేబుల్ మమత, కానిస్టేబుళ్లు లక్ష్మీనారాయణ, ప్రవీణ్ పాల్గొన్నారు.

# పెదొడికి దక్కని ఇందిరమ్మ ఇండ్ల పథకం పథకాలన్నీ లీడర్లు చెప్పినోళ్ళకే

**బసి రెడ్డి సంతోష్ రెడ్డి బిఎస్పి ఇంచార్జ్ దేవరకద్ర**

సీసీ కుంట మే 02(ప్రజాక్షేత్రం). దేవరకద్ర నియోజక ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వం దేవరకద్ర నియోజకవర్గానన్ని కేటాయించిన 3500 ఇండ్ల లబ్దిదారుల వివరాలు ఇవ్వాలి అని దేవరకద్ర బీఎస్పీ పార్టీ ఇంచార్జ్ బసిరెడ్డి సంతోష్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా బసిరెడ్డి మాట్లాడుతూ,. అప్పుడు అధికారం కోసం ప్రచారంలో, జగా ఉంటే కట్టుకొనింకే పైసలు ఇస్తం లేకుంటే జాగ కూడా ఇస్తాం, కట్టించి ఇస్తాం అధికారంలోకి వచ్చాక నిబంధనలు ఆంక్షలను పెడ్తున్నారు అని అన్నారు. ఇప్పుడు జాగా 600 గజాలు మించి ఉండొద్దు. బ్యాంకు లో క్రాఫ్ లోన్ 60000 మించి ఉండొద్దు. ట్రాక్టర్ ఉండొద్దు. కుటుంబానికి 2.20 ఎకరాలా వ్యవసాయ భూమీ ఉండొద్దు పేద వాళ్ళు బ్రతుకు దెరువు కోసం ఒక కార్ ఒక ట్రాక్టర్ తెచ్చుకొని బాడుగకు నడిపిస్తూ బ్రతుకు దెరువు కోసం ఉపాధి దొరుకక పట్టణాల్లో జీవినం కొనసాగిస్తుంటే అర్హుడు అవ్వకూడద ఒక కుటుంబంలో నలుగురు అన్న దమ్ములు ఒకే ఇంట్లో ఉంటూ వారికి ప్రభుత్వం ఇచ్చిన 3 ఎకరాల భూమి ఉంటే వాళ్ళు అర్హులు ఇందుకు అవ్వరు దేవరకద్రనియోజక వర్గ వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్లస్థలాల మరియు ఇండ్ల లబ్దిదారుల ఎంపీకలో అర్హులకు అన్యాయం ఇంటి నిర్మాణ స్థలాల కొలతలపై క్లారిటీ ఇవ్వని ప్రజా పాలనా పూటకు ఒక నిర్ణయం ఇరుకున పడుతున్న లబ్ధిదారులు ప్రభుత్వ పథకాల్లో కనిపించని నిజమైనా అర్హులు. దేవరకద్ర నియోజక ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో పారదర్శకత లేదు చిన్న చింతా కుంట మండలం దమగ్న పూర్ గ్రామంలో...ఇందిరమ్మ కమిటీ సభ్యులే సెలెక్ట్ చేస్తారా ఒక పార్టి వర్గానికే పరిమితమా ఇండ్ల లబ్దిదారుల సెలక్షన్లో సంబంధిత అధికారులు చేసినా సర్వే నివేదిక ఎక్కడున్నది సెలక్షన్ చేసినా వారి వివరాలు అడిగితే చేతులెత్తేసిన అధికారులు చెప్పని అధికార పాలకులు డబ్బులు పెట్టీ పిల్లర్లు వేస్తేనే ఇండ్ల ప్రొసీడింగ్స్ కవర్లు కప్పుకునే ఆర్థిక స్తోమత లేని బీద వారికీ ప్రభుత్వమే కట్టించి ఇవ్వాలి. పిల్లర్లు వేసుకునే పైసలు ఉంటే బేస్ మెంట్ కట్టడానికిని మేస్త్రి కి ఇవ్వడానికి పైసలు ఉంటే మీతో వర్షం కవర్లు ఎందుకు అడిగి తీసుకుంటారు ఎంఎల్ఏ గారూ ఇరుకుగా ఉన్న కాలనిలో 111 ఇండ్ల నిర్మాణం ఎలా సాధ్యం అప్పటికే ఉన్న ఇళ్లలో సుమారు ఇద్దరు ముగ్గురు కుటుంబాలు ఉన్నాయి. నివాసం ఉంటున్న కవేళలు పడగొట్టి కట్టుకోమంటే పైసలు ఉండాలే కదా సారు ప్రభుత్వ పథకాలే ఇండ్ల కాలనికి వ్యక్తిగత పెర్లు పెట్టుకోవడం స్వార్ధ పరమైన విషయం మీరేమైనా సొంత పైసలులేదా జాగాఇచ్చి నిర్మాణం చేసి ఇస్తున్నారా ప్రజాధనం ఉపయోగించి కర్చుచేస్తు వ్యక్తిగత పెర్లేందుకు అప్పుడు వాళ్లు ఇప్పుడు మీరు ఇంటి స్థలాలు లేని వారికి స్థలాన్ని కేటాయించాలి. పూర్తిస్థాయి లో పేదలకు ఉచితంగా ఇండ్లు కట్టించి ఎంపిక దారుల విషయంలో నాయకులది అధికారులది తలో మాట తప్పించుకునే యత్నం. దమగ్న పూర్ ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ పై పూర్తి స్థాయి విచారణ జరిపించాలి ఎంపిక చేసిన లబ్ధిదారుల నిజమైన అర్హులకు ఇండ్లు కేటాయించాలి. చిన్న చింత కుంట మండలంలో అన్ని గ్రామాల్లో పెదోడికి అర్హుడికి రావలసిన ఇందిరమ్మ ఇండ్లు కేటాయించకుండా ఇష్టం వచ్చినట్టు నచ్చిన వాళ్లకు నాయకులకు అనర్హులకు కేటాయిస్తే ఇందిరమ్మ ఇండ్ల అర్హుల కోసం వారి పక్షాన బహుజన సమాజ్ పార్టీ పోరటం నిర్వహిస్తాం బసిరెడ్డ్ సంతోష్ రెడ్డి అన్నారు.





# ఘనంగా సీతారాముల కళ్యాణ 16 రోజుల పండుగ

ప్రజా క్షేత్రం నంగునూరు, మే 2:సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాంపూర్ లోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో శుక్రవారం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ 16 రోజుల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు. 16 రోజుల పండుగ కార్యక్రమంతో సీతారామ కళ్యాణ ముగిశాయి. ఈ సందర్భంగా శ్రీరామ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సీతారామ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ సభ్యులు గణేశ్, కరుణాకర్, యండి గఫూర్, కొమురవెల్లి పరశురాములు, దేవర నాగరాజు, కొమురవెల్లి సంపత్, సూర్యకాంత రెడ్డి, గోవిందారం రాజు, మోటం శీను, తాళ్లపల్లి మహేశ్ గౌడ్, అనగోని సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# పొతుగల్ సి సి రోడ్డు పనులు ప్రారంభించిన భీమ్ భరత్

**షాబాద్ మే 02(ప్రజాక్షేత్రం):**

షాబాద్ మండల కేంద్రము పోతుగల్ ల సిసి రోడ్డు పనులను ప్రారంభించిన చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పామెన భీమ్ భరత్ మరియు వీరితో పాటుగా పాల్గొన్న మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింలు, చెన్నయ్య, షాబాద్ మండల మాజీ సర్పంచ్ రవీందర్, జిల్లా సెక్రటరీ భార్గవ్ రామ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సురేందర్ , అంతరం మాజీ సర్పంచ్ బుచ్చయ్య, మన్మరీ మాజీ సర్పంచ్ సత్యనారాయణ, వెంకటరెడ్డి, రాంచంద్రయ్య, యాదయ్య, పామేనా రాజు, పిరంపల్లి యాదయ్య, ప్రకాష్, పొతుగల్ గ్రామ యువకులు, గ్రామ ప్రజలు సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఎలక్ట్రానిక్ వస్తువులను తీసుకరాకూడదు

**జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి**

**ప్రజా క్షేత్రం సిద్దిపేట మే 2:** ఈ నెల 4 న జిల్లాలో నిర్వహించే యూజీ నీట్ 2025 పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులను తీసుకురాకూడదని జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి ఒక ప్రకటనలో తెలిపారు. యూజీ నీట్ పరీక్షకు హాజరు అయ్యే విద్యార్థులు హాల్ టికెట్, 1 పాస్పోర్ట్ సైజ్ ఫోటో, ఆధార్ కార్డ్ / పాన్ కార్డ్ తదితర ఏదేని ఒక గుర్తింపు కార్డును వెంట తీసుకొని రావాలని అన్నారు. అలాగే ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రం లోపలికి అనుమతించరని అన్నారు. పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని విద్యార్థులను ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు మాత్రమే అనుమతించడం జరుగుతుందని విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు. సిద్దిపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల , ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 2 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, మొత్తం 883 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. పరీక్ష నిర్వహణకు పరీక్ష కేంద్రాల్లో అన్ని వసతులను సమకూర్చడం జరిగిందని ఆర్టీసీ బస్సులను కూడా విద్యార్థులను సమయానికి పరీక్ష కేంద్రాలకు చేర్చేలా ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్ష అధికారుల నియామకం, శిక్షణ పూర్తయిందని విద్యార్థులు నిర్ణీత సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకొని ప్రశాంతంగా పరీక్ష రాయాలని తెలిపారు.




# ఆర్టీఐ ఫోరమ్ కౌకుంట్ల మండలం అధ్యక్షులు గా దాసరి సంతోష్ ఎన్నిక

**నియామక ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్**

**కౌకుంట్ల మే 02(ప్రజాక్షేత్రం):** సమాచార హక్కు చట్టం ఆక్టీవిస్ట్స్ ఫోరమ్ కౌకుంట్ల మండలం అధ్యక్షులుగా తిరుమలాపూర్ గ్రామానికి చెందిన దాసరి సంతోష్ నియమితులయ్యారు. ఈ మేరకు మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు మంగరాయి వెంకటేశ్వర్లు అధ్వర్యంలో, రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైయినా దాసరి సంతోష్ మాట్లాడుతూ.. ప్రభుత్వ అధికారులను సమన్వయం చేసుకుంటూ జిల్లాలో సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలుకు కృషి చేస్తానని,ఆర్టీఐ పై అవగాహన కార్యక్రమాలు చేపడతానని, సంఘం బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. సహ చట్టం విషయంలో ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. సహ చట్టం ద్వారానే ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారితనం సాధ్యమన్నారు. తన పైన ఉన్న నమ్మకంతో తనకు బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు, మరియు జిల్లా కమిటీకి, కృతజ్ఞతలు తెలిపారు.






# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**ప్రజా క్షేత్రం, సిద్దిపేట అర్బన్:**

సీఎంఆర్ఎఫ్ చెక్కులను శుక్రవారం ఉదయం 10 గంటలకి సిద్దిపేట నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ క్యాంప్ ఆఫీస్ లో నియోజకవర్గ ఇంచార్జి పూజల హరి కృష్ణ పంపిణీ చేశారు. కాంగ్రెస్ సిద్దిపేట అర్బన్ మండల అధ్యక్షుడు కొల్మి బిక్షపతి, బొల్లు నరేష్, నవీన్, మల్లమ్మారి శెంకర్ సమక్షంలో వెల్కటూర్ గ్రామానికి చెందిన కంకటి రాజుకు రూ. 42500, పెయ్యాల నవ్యకు రూ. 21000ల చెక్కులను వారికి అందజేశారు. అలాగే నారాయణరావు పేట మండలంలోని పలు గ్రామాల వారికి సీఎంఆర్ ఎఫ్ చెక్కులు అందించారు.





# ఆహా'లో దూసుకుపోతున్న గరుడ 2.0

హనుమాన్ మీడియా బ్యానర్‌పై గతంలో సూపర్ మచ్చి, శాకాహారి, కాళరాత్రి, నేనే నా, కాజల్ కార్తీక, టీనేజర్స్, కథ కంచికి మనం ఇంటికి వంటి సూపర్ హిట్ చిత్రాలను తెలుగు ప్రేక్షకులకు అందించిన విజయవంతమైన నిర్మాత బాలు చరణ్, ఇటీవల తమిళ నటుడు అరుళ్‌నీతి తమిళరాజు మరియు సంక్రాంతికి వస్తున్నాం హీరోయిన్ ఐశ్వర్య రాజేష్ ప్రధాన పాత్రల్లో నటించిన గరుడ 2.0 చిత్రాన్ని ఆహా ఓటీటీలో విడుదల చేశారు.

ఈ సూపర్ క్రైమ్ సస్పెన్స్ థ్రిల్లర్ గరుడ 2.0, ఆహా ఓటీటీలో టాప్-1 స్థానంలో ట్రెండింగ్‌లో ఉందని నిర్మాత వెల్లడించారు. ఈ సినిమాలో హీరోయిన్ ఐశ్వర్య రాజేష్ నటన అద్భుతం అని, ఆమె నటన సినిమాకు ప్రధాన ఆకర్షణ అని చెబుతున్నారు. తమిళంలో ఆరత్తు సీనం (Aarathu Sinam) పేరుతో విడుదలై, అద్భుతమైన సస్పెన్స్ థ్రిల్లర్‌గా బ్లాక్‌బస్టర్ విజయం సాధించిన ఈ చిత్రం, తెలుగులో గరుడ 2.0గా ప్రేక్షకులను అలరిస్తోంది.

# ఆ సినిమానే టాప్ ప్రయారిటీ అంటున్న ప్రభాస్!



ప్రభాస్ ప్రస్తుతం ఇటలీలో వెకేషన్లో ఉన్నాడు. నిజానికి, ఇటలీలోని ఒక పల్లెటూరిలో ఒక నివాసాన్ని కొనుగోలు చేసిన ప్రభాస్, ఎప్పుడు ఖాళీ దొరికినా అక్కడికే వెళ్తున్నాడు. మోకాలి శస్త్రచికిత్స తర్వాత కాస్త విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించడంతో, సినిమా షూటింగ్‌లన్నింటికీ విరామం ఇచ్చి అక్కడికి వెళ్లి, ప్రస్తుతం రెస్ట్ మూడ్‌లో ఉన్నాడు. అయితే, ఆయన చేస్తున్న సినిమాల గురించి అనేక రకాల ప్రచారాలు జరుగుతున్నాయి.


అదేమిటంటే, ప్రభాస్ అన్ని సినిమాల కంటే ఎక్కువగా ప్రశాంత్ వర్మ చెప్పిన బ్రహ్మ రాక్షస అనే స్క్రిప్ట్‌కు బాగా ఆకర్షితుడయ్యాడని, మిగతా సినిమాలన్నీ పక్కనపెట్టి ఆ సినిమాను ముందుగా పట్టాలెక్కించే పనిలో ఉన్నాడని ప్రచారం జరుగుతోంది. అయితే, అది కేవలం పుకారేనని తెలుస్తోంది. ప్రస్తుతానికి స్పిరిట్ సినిమా మాత్రమే ప్రభాస్‌కు టాప్ ప్రయారిటీగా ఉన్నట్లు చెబుతున్నారు. ఆయన సందీప్ రెడ్డి వంగాతో కలిసి పనిచేయడానికి చాలా ఆసక్తి చూపిస్తున్నాడు. స్పిరిట్ సినిమాలో ఒక పోలీస్ అధికారి పాత్రలో కనిపించాల్సి ఉండడంతో, ఆయన అందుకోసం శరీరాన్ని సిద్ధం చేసుకునే పనిలో పడ్డాడు.

ఈ సినిమా షూటింగ్ వచ్చే నెలలో ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఈ సినిమా కోసం ప్రభాస్ ఏకంగా ఏడు నెలల పాటు తేదీలను కేటాయించాడు. దీనికంటే ముందు, ప్రభాస్ రాజా సాబ్ పెండింగ్ భాగాలతో పాటు హను రాఘవపూడి ఫౌజీ సినిమా షూటింగ్‌ను కూడా పూర్తి చేయాల్సి ఉంది. ఆ తర్వాత, స్పిరిట్ పూర్తయిన వెంటనే సలార్ 2 మరియు కల్కి 2898 ఏడి సీక్వెల్ సినిమాలను కూడా పూర్తి చేయాల్సి ఉంది. ఆ తర్వాత ప్రశాంత్ వర్మ సినిమాను పట్టాలెక్కించే అవకాశం ఉంది. ప్రస్తుతానికి ప్రభాస్‌కు స్పిరిట్ టాప్ ప్రాధాన్యత అని చెబుతున్నారు.

# ఆమె చాలా 'కాస్ట్‌లీ' గురూ

ఏదో ఒక హాట్ టాపిక్‌తో రెగ్యులర్‌గా వార్తల్లో నిలుస్తూనే ఉంటుంది నయనతార. ధనుష్‌తో వివాదం, ఎప్పుడూ లేని విధంగా రూల్స్ బ్రేక్ చేసుకుని మూకుత్తి అమ్మన్ 2 ఓపెనింగ్ డేకు హాజరు కావడం వంటి విషయాలు లేడీ సూపర్ స్టార్‌ను ట్రెండింగ్‌లో నిలబెట్టాయి. ఇప్పుడు రెమ్యునరేషన్ విషయంలో మరోసారి మేడమ్ పేరు సినీ సర్కిల్స్‌లో చక్కర్లు కొడుతున్నాయి. ఓ టాలీవుడ్ ప్రాజెక్ట్ కోసం ఆమెను అప్రోచ్ అయితే భారీగా డిమాండ్ చేసిందన్న బజ్ గట్టిగానే వినిపిస్తోంది.

సౌత్ ఇండస్ట్రీలో హయ్యెస్ట్ రెమ్యునరేషన్ తీసుకునే హీరోయిన్లలో నయనతార ఒకరు. జవాన్ ముందు వరకు ఆమె సుమారు రూ. 4 కోట్ల నుండి రూ. 6 కోట్లు డిమాండ్ చేసేది. కానీ ఎప్పుడైతే బాలీవుడ్ వెళ్లిందో అప్పటి నుండి రెమ్యునరేషన్ ఛేంజ్ చేసింది. జవాన్ కోసం ఆమెకు రూ. 10 కోట్లు ఇచ్చాడట అట్లీ. నార్త్‌లో అంత ఇస్తున్నారు కదా ఇక్కడ ఎందుకు ఇవ్వరు అనుకున్న నయన్ సౌత్‌లో కూడా అంతే ఇవ్వాలని డిమాండ్ చేయడం స్టార్ట్ చేసింది. ముఖ్యంగా పాన్ ఇండియా చిత్రాలకు వేరే లెవల్లో చార్జ్ చేస్తోంది ఈ బ్యూటీ. టాక్సిక్, మూకుత్తి అమ్మన్ 2 కోసం ఏకంగా రూ. 12 కోట్లను తీసుకుంటుందట నయన్. ఇక చిరంజీవి- అనిల్ రావిపూడి కాంబోలో వస్తున్న మూవీ కోసం నయన్‌ను అడిగితే ఏకంగా రూ. 18కోట్లు డిమాండ్ చేసిందట లేడీ సూపర్ స్టార్. దీంతో ఖంగుతిన్న టీం మరో ఆప్షన్ కోసం చూస్తున్నట్లు టీఎఫ్ఐలో వార్త చక్కర్లు కొడుతుంది. డిమాండ్ కు తగ్గట్టే రెమ్యునరేషన్ పెంచుతున్న నయన్ లేడి సూపర్ స్టార్ అనిపించుకుంది.



# మరోసారి ప్రభాస్‌తో దీపికా?

బాలీవుడ్‌లోనే కాదు, ఇండియా వైడ్ మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ దీపికా పదుకొణె ప్రస్తుతం మేటర్నిటీ బ్రేక్లో ఉంది. ఆమె సెప్టెంబర్ నెలలో ఒక చిన్నారి పాపకు జన్మనిచ్చింది. ఆమె త్వరలోనే మళ్లీ షూటింగ్‌లలో బిజీ కాబోతోంది. అయితే, ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, ఆమె మరోసారి ప్రభాస్‌తో జతకట్టబోతుందని అంటున్నారు. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వం వహించబోతున్న స్పిరిట్ సినిమాలో నటించమని ఇప్పటికే ఆమెను కోరినట్లు తెలుస్తోంది.

దానికి ఆమె ఒప్పుకుని, ఇటీవలే సంతకం కూడా చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఆమె గురించిన అధికారిక ప్రకటన కూడా త్వరలోనే చేయబోతున్నారు. నిజానికి, ప్రభాస్ మరియు దీపికా పదుకొణె కలిసి కల్కి 2898 ఏడి సినిమాలో కనిపించారు. వీరిద్దరూ అందరూ జతకట్టకపోయినా, ఒక సినిమాలో కలిసి పనిచేశారు. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన సీక్వెల్ కూడా పట్టాలెక్కనుంది. అయితే, ఇప్పుడు మరోసారి ప్రభాస్‌తో స్పిరిట్ సినిమాలో కలిసి నటించబోతోంది దీపికా.





# విశ్వక్ మిస్సయింది అందుకే?

నాని హీరోగా నటించిన హిట్: ది థర్డ్ కేస్ సినిమా అనేక అంచనాల మధ్య మే 1వ తేదీన ప్రేక్షకుల ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ సినిమాను మోస్ట్ వైలెంట్ ఫిల్మ్ అని అందరూ అంటున్నప్పటికీ, కలెక్షన్స్ విషయంలో మాత్రం దూసుకుపోతోంది. ఈ సినిమాకు ఏకంగా మొదటి రోజు 43 కోట్ల రూపాయల కలెక్షన్స్ వచ్చాయి. తెలుగుతో సహా తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఏకకాలంలో రిలీజ్ అయిన ఈ సినిమాలో ఒక యంగ్ హీరో మంచి పాత్రను మిస్ చేసుకున్నాడు. అతను ఎవరో కాదు, విశ్వక్ సేన్. హిట్: ది ఫస్ట్ కేస్ సినిమాలో హీరోగా నటించిన విశ్వక్ సేన్, ఈ హిట్: ది థర్డ్ కేస్లో కూడా ఒక కీలక పాత్రలో కనిపించాల్సి ఉంది. అంటే, అతను నటించిన మొదటి సినిమా పాత్రలోనే ఈ సినిమాలో ఎంట్రీ ఇవ్వాల్సి ఉంది. నిజానికి, హిట్: ది థర్డ్ కేస్లో సెకండ్ కేస్లో నటించిన అడవి శేష్ కూడా కనిపించాడు. అడవి శేష్ ఎంట్రీ సమయంలో థియేటర్లలో అరుపులు, కేకలు వినిపించాయి. అలాంటి ఒక పాత్రలోనే విశ్వక్ సేన్ కూడా కనిపించాల్సి ఉంది.

ఈ మేరకు షెడ్యూల్ అంతా ఫిక్స్ అయిన తర్వాత, విశ్వక్ సేన్ షూట్‌కు హాజరు కాలేని పరిస్థితి ఏర్పడిందట. దీంతో కథలో స్వల్ప మార్పులు చేసి షూట్ చేశారు. అడవి శేష్ ఎంట్రీకి కొద్దిసేపటి ముందు విశ్వక్ ఎంట్రీ కూడా ఉండాల్సి ఉంది. కానీ, విశ్వక్ సేన్ అందుబాటులో లేకపోవడం వల్ల అప్పటికప్పుడు ఆ సన్నివేశాన్ని తొలగించాల్సి వచ్చినట్లు తెలుస్తోంది. అయితే నటించి ఉంటే విశ్వక్ సేన్ కెరీర్‌కు బాగా ప్లస్ అయి ఉండేది. ఎందుకంటే, లైలా లాంటి డిజాస్టర్‌తో ఇబ్బంది పడుతున్న విశ్వక్‌కు ఇలాంటి ఒక మాస్ గెస్ట్ అప్పీరెన్స్ దొరికి ఉంటే, తర్వాతి సినిమాలకు బాగా ఉపయోగపడి ఉండేది.

Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R Publications, #6-31880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50 Shankar pally, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR.
Phone number 9177920459, email id : prajakshetram1@gmail.com, https://prajakshetram.in, RNI NO. TELTEL/12330